ప్రజావాణికి 16 ఫిర్యాదులు



జీహెచ్ఎంసీలో ప్రజావాణి కార్యక్రమంలో అధికారులు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 16 ఫిర్యాదులు వచ్చినట్లు జోన్ ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. టౌన్‌ప్లానింగ్ -9, ఇంజనీరింగ్ -2, ఎలక్ట్రికల్-2, పార్కులు-2, డీపీవో-1 చొప్పున ఫిర్యాదులు వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి ఇన్‌చార్జి పొద్దుటూరి చిన్నారెడ్డి తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ వసంతనగర్ సెక్షన్ పరిధిలో సమ్మర్ యాక్షన్ పనుల్లో భాగంగా మంగళవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వాణి తెలిపారు. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు గోకుల్ ప్లాట్స్, కేపీహెచ్‌బీ ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన యువకులు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న శేరి సతీష్‌రెడ్డి

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి) : యువతకు కాంగ్రెస్ పార్టీలో మంచి ప్రాధాన్యం ఉంటుందని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడంతో ఆకర్షితులైన పలువురు యువకులు సోమవారం కేపీహెచ్‌బీలోని ఎస్ఎస్ఆర్ కార్యాలయంలో పార్టీలో చేరిన వారికి శేరి సతీష్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శేరి భువన్ రెడ్డి, పీటర్ వీరా, జీఆర్‌పీ నాయక్, సాయి, గణేష్, లోకేష్, అరవింద్, అశోక్, వెంకీ, దినేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

మరో ఐదు భవనాలు సీజ్

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి) : జీహెచ్ఎంసీ మూసాపేట్ సర్కిల్‌లో సోమవారం టౌన్‌ప్లానింగ్ అధికారులు మరలా ఐదు అక్రమ భవనాలను సీజ్ చేశారు. అనుమతులకు విరుద్ధంగా నిర్మిస్తుండటం, ఇటీవల ఆయా భవనాలపై ఫిర్యాదులు అందడంతో సీజ్ చేశారు. సీజ్ చేసిన భవనాల్లో నిర్మాణ పనులు చేస్తుండటంపై డిప్యూటీ కమిషనర్ భారతి వంశీకృష్ణ సీరియస్‌గా తీసుకున్నారు. రెండుసార్లు నోటీసులు ఇచ్చినా స్పందించకుండా, సీజ్ చేసినా లెక్కచేయకుండా ఉండటంతో రెండోసారి పకడ్బందీగా సీజ్ చేయాలని టౌన్‌ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-5లోని ఎల్ఐజీ 718, 15వ ఫేజ్ ఎల్ఐజీ-81తో పాటు భరత్‌నగర్ నాలా పక్కన ఒకటి, ఫతేనగర్ మెయిన్ రోడ్డులో మరో రెండు భవనాలను టీపీఎస్ రమేష్, టౌన్‌ప్లానింగ్ సిబ్బంది సీజ్ చేశారు. సీజ్ చేసిన భవనాల్లో పనులు చేసినా, సదరు భవనాల గురించి ఫిర్యాదులు అందితే మాత్రం క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్మాణదారులపై పోలీస్ స్టేషన్లలో కేసులు పెడతామని డీసీ హెచ్చరించారు.

పెళ్లి బరాత్ బ్యాండ్‌మేళాపై సౌండ్ పొల్యూషన్ కేసు

బాలానగర్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏపీహెచ్‌బీ కాలనీలో ఆదివారం అర్ధరాత్రి ఓ పెళ్లి బరాత్‌లో బ్యాండ్ మేళాతో సౌండ్ పొల్యూషన్‌కు కారకులైన వారిపై బాలానగర్ పోలీసులు ఎన్విరాన్‌మెంటల్ యాక్టు కింద కేసు నమోదుచేశారు. బరాత్‌లో బ్యాండ్ మేళా ఆపాలని పెట్రోమొబైల్ టీం హెచ్చరించినా అవేమీ పట్టించుకోకుండా బ్యాండ్‌మేళాతో డాన్స్ చేస్తుండడంతో నిర్వాహకులపై కేసు నమోదు చేసి బ్యాండ్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. కేసును ఉమన్ ఎస్సై సరళ దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా బాలానగర్ సీఐ టి.నర్సింహారాజు మాట్లాడుతూ, సైబరాబాద్ సీపీ ఆదేశాలు, సూచనల మేరకు ప్రజాజీవనానికి భంగం కల్గిస్తూ పర్యావరణ పరిరక్షణను ఉల్లంఘించే వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని సూచించారు. సమయ పాలన లేకుండా బ్యాండు, డీజేల వినియోగం, ఆలయాల్లో భజనలు, బర్త్‌డే పార్టీలు నిర్వహిస్తే చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.11, వంకాయ రూ.18, బెండకాయ రూ.40, పచ్చి మిర్చి రూ.30, బజ్జి మిర్చి రూ.20, కాకరకాయ రూ.32, బీరకాయ రూ.45, క్యాబేజీ రూ.10, బీన్స్ రూ.40, క్యారెట్ రూ.23, గోబి పువ్వు రూ.18, దొండకాయ రూ.35, చిక్కుడు కాయ రూ.35, గోరు చిక్కుడు రూ.35, బీట్‌రూట్ రూ.23, క్యాప్సికం రూ.35, ఆలుగడ్డ రూ.21, కీర రూ.18, దోసకాయ రూ.25, సొరకాయ రూ.15, పొట్లకాయ రూ.13, కంద రూ.70, ఉల్లిపొరక రూ.40, ఉల్లిగడ్డ రూ.28, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.43, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.30, గుమ్మడికాయ రూ.20, నిమ్మకాయలు రూ.40-50, మునగ కాయలు రూ.08-10, పచ్చిబఠాణి రూ.28, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.160, అల్లం రూ.80, వెల్లుల్లి రూ.200, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.55, కరివేపాకు రూ.100, పర్పల్ రూ.55, పల్లికాయ రూ.60, లోబా రూ.25, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ఉద్యోగం పేరుతో రూ.1.39 లక్షలు కాజేశారు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్‌లో ఇంటర్వ్యూ చేసి ఉద్యోగం వచ్చిందని నమ్మించిన సైబర్ నేరగాళ్లు నగరానికి చెందిన యువకుడి నుంచి రూ.1.39 లక్షలు కాజేశారు. సికింద్రాబాద్‌కు చెందిన ప్రైవేటు ఉద్యోగి (28) 'ఎడ్యుబ్రిడ్జి' సంస్థలో 'ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్' కోర్సును ఆన్‌లైన్‌లో పూర్తిచేశాడు. కోర్సు పూర్తిచేసుకున్న కొద్ది రోజులకు సైబర్ నేరగాడు ఫోన్‌చేశాడు. తాను 'ఏటీఓఎస్' సంస్థ బెంగళూరు హెచ్ఆర్ మేనేజర్‌నని పరిచయం చేసుకున్నాడు. తమ సంస్థలో సీనియర్ అసోసియేట్ పోస్టు ఖాళీగా ఉందని.. ఆసక్తి ఉంటే ఇంటర్వ్యూకు హాజరవ్వాలని సూచించాడు. బాధితుడు అంగీకరించడంతో ఫోన్‌లోనే ఇంటర్వ్యూ చేసి సీనియర్ అసోసియేట్ ఉద్యోగానికి ఎంపికైనట్లు చెప్పాడు. ఆన్‌లైన్‌లో శిక్షణ ఉంటుందని, ఆఫర్ లెటర్ తీసుకుంటే తప్పనిసరిగా జాయిన్ కావాలని, అందుకోసం కొంత మొత్తం సెక్యూరిటీ డిపాజిట్ కట్టాలని షరతు పెట్టాడు. మెయిల్ నుంచి ఆఫర్ లెటర్ పంపించి పలు దఫాలుగా రూ1,39,584 జమ చేయించుకున్నాడు. ఉద్యోగంలో చేరిన 15 రోజుల్లో డబ్బు ఖాతాలో జమ చేస్తారని నమ్మించాడు. జాయినింగ్ తేదీని తరచూ మార్చడం, మళ్లీ డబ్బులు డిమాండ్ చేయడంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు నగర సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఉద్యోగం పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే అది మోసమని గుర్తించాలని, ఎట్టి పరిస్థితుల్లో డబ్బులు పంపకూడదని సైబర్ క్రైం అధికారులు సూచించారు.

విద్యుత్ షాక్‌తో బాలుడు మృతి



మృతుడు ఎజాజ్

గాజులరామారం, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): కటింగ్ బ్లేయర్‌తో విద్యుత్ వైరును కట్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో బాలుడు మృతి చెందిన సంఘటన సోమవారం సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ భరత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కైసర్‌నగర్‌కు చెందిన అలిమ్‌ఖాన్ కుమారుడు ఎజాజ్(13) సంవత్సరాలు స్థానికంగా అరబిక్ స్కూల్లో చదువుతూ ఇంట్లోనే ఉంటున్నాడు. ఇంటి పక్కనే ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయం సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న షట్టర్ వద్దకు వెళ్లి కటింగ్ బ్లేయర్‌తో విద్యుత్ వైరును కట్ చేస్తుండగా కరెంట్ షాక్ కొట్టింది. దీంతో బాలుడు అక్కడే పడిపోగా, గుర్తించిన తండ్రి ఆస్పత్రికి తరలించాడు. బాలుడిని పరిశీలించిన వైద్యులు మరణించాడని నిర్ధారించారు. బాలుడి తండ్రి అలీమ్ ఖాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

గల్లీల్లో పార్కింగ్ పరేషాన్

- వచ్చిపోయే వారి అవస్థలు
- బస్తీల అంతర్గత వీధుల్లో నిత్యం ఇబ్బందులే
- వంద, ఎనభై గజాల్లో బహుళ అంతస్థుల నిర్మాణాలు



అల్లాపూర్ డివిజన్‌లో ఓ వీధిలో ఒక వైపు కారు, మరోవైపు ఆటోలు

అల్లాపూర్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): పెరుగుతున్న జనాభాకు తోడు అల్లాపూర్ డివిజన్ హైటెక్ సిటీకి అతి చేరువలో ఉన్నందుకు రెండు దశాబ్దాలుగా జనావాసంతో పాటు వాహనాల వాడుక విపరీతంగా పెరిగిపోయింది. దాంతో బస్తీలు, కాలనీలు అనకుండా ఖాళీప్లాట్లు పోయి బహుళ అంతస్తుల మేడలు, అపార్టుమెంట్లను తలపించే ఇండిపెండెంట్ ఇళ్ల నిర్మాణం ఎక్కువయింది. ఇదిలా ఉండగా ఒక్కోచోట వంద గజాల స్థలంలో ఐదు, అంతకు మించి అంతస్తులు నిర్మించి చిన్న చిన్న పోర్షన్లుగా అద్దెలకు ఇస్తుండటంతో వాహనాల సంఖ్య పెరిగిపోయింది. ఇలా ఒక్కో ఇంటికి సగటున నాలుగైదు ద్విచక్ర వాహనాలు, రెండు దాకా కార్లు ఉండే పరిస్థితి నెలకొంది. ఆఫీసు వేళల్లో సాయంత్రం మొదలు రాత్రిళ్లు, ఉదయం వేళల్లో అల్లాపూర్ డివిజన్‌లోని పలు కాలనీలు తులసీనగర్, జనప్రియనగర్, పర్వత్ నగర్, హరినగర్, న్యూ రామారావు నగర్, వివేకానందనగర్ కాలనీలలో పార్కింగ్ లాట్‌ను తలపించేలా ద్విచక్రవాహనాలు నిలిపివేస్తున్నారు.

వీధుల్లో వాటర్ ట్యాంకర్ రావాలన్నా ఇబ్బందే



వివేకానంద నగర్‌లోని ఓ వీధిలో రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేసిన బైకులు, స్కూటర్లు

రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ లాట్‌లా ద్విచక్ర వాహనాలు నిలుపుతుండటంతో అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ తిరగాలన్నా సమస్యగా ఉందని స్థానికులు వాపోతున్నారు. వేసవి ముంచుకొస్తుండటంతో నీటి కొరత, బోర్ల వట్టిపోతలతో వాటర్ ట్యాంకర్ల తాకిడి పెరిగింది. ఇలా టూ-వీలర్స్ పార్కింగ్‌తో రోడ్డును ఆక్రమించేస్తే వాటర్ ట్యాంకర్ల రాకపోకలకు ఇబ్బందిగా మారిందని, పీక్ అవర్స్‌లో తమ సమయం వృథా అవుతోందని ట్యాంకర్ల డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజా రవాణా లేకపోవటం పెద్ద సమస్యే

అల్లాపూర్ డివిజన్‌లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పన బాగానే జరిగినా సామాన్యుడికి ప్రజా రవాణా మాత్రం అసలు బాగాలేదు. అతి జనసాంద్రత కల్గిన ఈ ప్రాంతాల వారు కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందుతారు, అయినా నేరుగా కూకట్‌పల్లికి వెళ్లేందుకు మొదట బోరబండ వరకు షేరింగ్ ఆటో, ఆ తర్వాత ఎర్రగడ్డ వరకు బస్సు లేదా మరో షేరింగ్ ఆటో.. ఆ తర్వాత కూకట్‌పల్లి వరకు బస్సు లేదా మెట్రో ట్రెయిన్ ఎక్కాల్సిన పరిస్థితి నెలకొంది. అల్లాపూర్‌కు ప్రజా రవాణా మెరుగుపర్చాలన్న డిమాండ్ ఎప్పటినుంచో ఉన్నా ఆ మేరకు ఎలాంటి అడుగులు పడలేదు.

ఇల్లు కట్టేటప్పుడే పార్కింగ్ ప్లాన్ చేసుకోవాలి



పార్కింగ్ సమస్య స్థానికులకు పెద్ద తలనొప్పిగా మారింది. ఇళ్లు నిర్మించుకునే వారు ఒక్కో పోర్షన్‌కు ఒక్కో పార్కింగ్ చొప్పున ప్లాన్ చేసుకోవాలి. అధికారులు కూడా అక్రమ పార్కింగ్‌పై దృష్టిసారించి రోడ్లపై పార్కింగ్‌ను అరికట్టాలి. ఆపత్కాలంలో అంబులెన్సు, ఆటోలు వంటి వాహనాలు వెళ్లడానికి తోడ్పడాలి.

- పూర్మాశెట్టి శ్రీనివాస్ రెడ్డి, పర్వత్‌నగర్

బస్సులు నడిపితే ట్రాఫిక్ సమస్య తగ్గుతుంది



అల్లాపూర్‌లో ట్రాఫిక్‌తో పాటు పార్కింగ్ సమస్య ఉన్న మాట వాస్తవం. దీన్ని పరిష్కరించాల్సిన అవసరం ఉంది. ప్రజా రవాణా లేక మేము సొంత వాహనాలు వినియోగిస్తున్నాం. బస్సుల సంఖ్య పెంచి, సికింద్రాబాద్, నాంపల్లితో పాటు, కూకట్‌పల్లి, లింగంపల్లి రూట్లల్లో కూడా బస్సులు నడపాలి. అలా ఐతే పార్కింగ్ సమస్యను కొంత మేర అరికట్టవచ్చు.

- శివశంకర్, వ్యాపారి, అల్లాపూర్

'నుమాయిష్' ఆదాయంతో విద్యావ్యాప్తి

- ప్రభుత్వ తరపున సహకరిస్తాం
- ముగింపు ఉత్సవాల్లో మంత్రి పొన్నం



జ్ఞాపికను అందజేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

అఫ్జల్‌గంజ్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): ఏటా అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన నుమాయిష్ ద్వారా వస్తున్న ఆదాయాన్ని వెనకబడిన తెలంగాణ ప్రాంతాల్లో విద్యాసంస్థలు నెలకొల్పి, విద్యావ్యాప్తికి కృషి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఎగ్జిబిషన్ సొసైటీ చేస్తున్న కృషిని కొనియాడారు. సోమవారం రాత్రి నాంపల్లిలోని ఎగ్జిబిషన్ మైదానంలో గాంధీ సెంటనరీ హాల్ వేదికగా 84వ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన-2025 నుమాయిష్ ముగింపు ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 46 రోజుల పాటు నిరవధికంగా నుమాయిష్ ఎలాంటి ఇబ్బందులు, అవరోధాలు లేకుండా ప్రశాంతంగా ముగిసిందన్నారు. అందుకు కృషి చేసిన సొసైటీ వర్గాలను ప్రత్యేకంగా అభినందించారు. యేటా నిర్వహణ ద్వారా వచ్చే ఆదాయాన్ని సామాజిక సేవా కార్యక్రమం కింద విద్యాసంస్థలు స్థాపించి విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేస్తున్నారన్నారు. ఇక ప్రభుత్వపరంగా కూడా సహకరిస్తామని భరోసా ఇచ్చారు. దేశ, విదేశాల్లో మున్ముందు మరింత ఆదరణ పొందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈసారి దేశ, విదేశాల నుంచి లక్షల మంది సందర్శకులు వచ్చారన్నారు. అనంతరం ఉత్తమ స్టాళ్ల యజమానులు, అధికారులు, ఇతరులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు ఎం. అనిల్‌కుమార్ యాదవ్, రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ శివసేనారెడ్డి, తెలంగాణ మైనారిటీస్ గురుకులాల విద్యాసంస్థల సొసైటీ చైర్మన్ ఫయిమ్ ఖురేషి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతినిధులు నిరంజన్, సురేందర్ రెడ్డి, డి. మోహన్, ప్రభాశంకర్, రవీయాదవ్ పలువురు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ నివేదికలో లోపాలు

- డోర్ కులానికి అన్యాయం
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ



సమావేశంలో అభివాదం చేస్తున్న మంద కృష్ణమాదిగ, వీరశైవ కక్కయ్య డోర్ సమాజ్ ప్రతినిధులు

పంజాగుట్ట, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిషన్ విచారణ శాస్త్రీయంగా జరగలేదని, లోపాలు సరిదిద్దుకోవడానికి కమిషన్‌కు మరో పది రోజులు గడువు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ సూచించారు. లోపాలతో కూడిన నివేదికను అసెంబ్లీలో ఆమోదించారని విమర్శించారు. వీరశైవ కక్కయ్య డోర్ సమాజ్ ఆధ్వర్యంలో సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాదిగలు, డోర్ కులం వేర్వేరు అయినా తమ కులవృత్తి ఒక్కటేనని, అత్యంత వెనుకబడిన డోర్ కులాన్ని గ్రూపు-2లో తమతో కలపకుండా అభివృద్ధి చెందిన కులాలు ఉన్న గ్రూపు-3లో కలపడం దారుణమన్నారు. జస్టిస్ షమీమ్ అక్తర్ ఇచ్చిన నివేదికలోని అంశాలను సబ్ కమిటీ అధ్యయనం చేసిందా లేదా అని ఆయన ప్రశ్నించారు. ఈ నివేదికతో కొన్ని కులాలకు అన్యాయం జరుగుతోందన్నారు. ఈ నెల 7న తాము తలపెట్టిన లక్ష డప్పులు, వేల గొంతులు కార్యక్రమాన్ని అడ్డుకోవడానికే రాష్ట్ర ప్రభుత్వం అశాస్త్రీయంగా జరిగిన వర్గీకరణను అసెంబ్లీలో ఆమోదించిందని ఆరోపించారు. దళితులలో ఏ కులాన్ని ఏ గ్రూపులో చేర్చాలి, ఏ కులానికి ఎంత శాతం రిజర్వేషన్ కేటాయించాలనే విషయంలో కమిషన్ విచారణ శాస్త్రీయంగా జరగలేదని విమర్శించారు. పొరపాట్లను సరి చేయడానికి కమిషన్‌కు మరో పది రోజుల సమయం ఇవ్వాలని, ఆయన నివేదిక ఇచ్చిన తరువాత ఎస్సీ వర్గీకరణ సబ్ కమిటీ 48 గంటలు అధ్యయనం చేసి లోపాలు ఏమైనా ఉంటే సరి చేసి క్యాబినెట్‌కు పంపించాలని సూచించారు. వెనుకబడిన వారిని దోచుకోవడానికి అభివృద్ధి చెందిన కులాలను గ్రూపు-1లో చేర్చారన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ బి.వెంకటేష్ నేత, వీరశైవ కక్కయ్య డోర్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు దత్తు పోలె, నాయకులు ఉమేష్, వినోద్ చోగ్లె, ముకేశ్, రాజు గజిరె, నర్సింగ్ గైక్వాడ్, రమేష్ కాలే, విటల్ గైక్వాడ్ తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలు టర్నింగ్ పాయింట్

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితానికి టర్నింగ్ పాయింట్ అని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సికింద్రాబాద్‌లోని నల్లగుట్ట (ఓల్డ్) ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సోమవారం ఆయన సందర్శించారు.

ఈ సందర్భంగా పాఠశాలల పరిసరాలను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... స్కూల్ ఆవరణలో చెత్తాచెదారం లేకుండా చూడాలని, పిల్లలకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులు పరీక్షలపై భయం వీడి మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. గత ప్రశ్నాపత్రాలను ప్రాక్టీస్ చేస్తే అవగాహన ఏర్పడుతోందన్నారు. సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ శ్రీధర్, డీఐఎస్‌లు గుండప్ప, స్వరూప, కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీ ఫ్లెక్సీలు కనిపించవా?

- కేసీఆర్ పుట్టినరోజు ఫ్లెక్సీల తొలగింపుపై ఎమ్మెల్యే ఆగ్రహం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ అధికారులను ఒక్కటే ప్రశ్నిస్తున్న 14 నెలలుగా కాంగ్రెస్, బీజేపీలు వేలాదిగా కట్టిన ఫ్లెక్సీలు మీకు కనిపించడం లేదా? అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.. మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు. ప్రాణం పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించిపెట్టిన కేసీఆర్ పుట్టినరోజున అధికార పార్టీ ఆదేశాలతో బీఆర్ఎస్ ఫ్లెక్సీలు మున్సిపల్ అధికారులు తొలగించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గల్లిగల్లిలో ఆ పార్టీ నేతలు ఏర్పాటు చేసిన బ్యానర్‌లు ఉన్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. అన్నీ గమనిస్తున్నామని తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యకర్తలను ఇబ్బందులపాలు చేసిన ఏ అధికారినీ వదిలిపెట్టమని హెచ్చరించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న కాంగ్రెస్ ఇన్‌చార్జి బండిరమేష్

బాలానగర్, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం పేద ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన చొక్కారపు లక్ష్మికి ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ రూ.60,000 చెక్‌ను లక్ష్మి భర్త చొక్కారపు వెంకటేశ్వర్లుకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్‌రావు, శ్రీకాంత్ ముదిరాజ్ పాల్గొన్నారు.

ఘనంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ



పూజల అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండిరమేష్



పూజల్లో పాల్గొన్న బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు

ఫతేనగర్, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ ప్రభాకర్‌రెడ్డి నగర్‌లో సోమవారం ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. విగ్రహ ప్రతిష్ఠ, ఆలయ పునర్నిర్మాణానికి బండి రమేష్ రూ. 50 వేల విరాళం అందజేసినట్టు కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



కూకట్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ నివాసంలో కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రభాకర్, యాదగిరి, దీపక్, రఫిక్, ప్రదీప్, స్వప్నరెడ్డి, జయమ్మ, లీలాబాయి తదితరులు పాల్గొన్నారు.

- కూకట్‌పల్లి, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి):



మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని సోమవారం కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు తొమ్మిదోఫేజ్‌లో కేక్ కట్ చేశారు. పార్టీ డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి కార్పొరేటర్‌కు కేక్‌ను తినిపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి)



కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా కేకును కట్ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావుతో ఎమ్మెల్సీ నవీన్‌రావు, కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

- బాలానగర్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి)



కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా శోభనాకాలనీలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద కేకును కట్ చేస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్‌తో బీఆర్ఎస్ నాయకులు



ఓల్డ్‌బోయినపల్లి డివిజన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్


సిల్క్ ఇండియా ప్రదర్శనలో సందర్శకులు

ఆకట్టుకుంటున్న సిల్క్ ఇండియా వస్త్ర ప్రదర్శన

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. మరో వైపు శుభకార్యాలు, వివాహాలు. ఈ తరుణంలో కాస్త చల్లదనం పంచడంతో ఫ్యాషనబుల్‌గా ఉండే ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు నగరవాసులు మొగ్గు చూపిస్తుంటారు. శ్రీనగర్‌కాలనీ సత్యసాయి నిగమాగమంలో సిల్క్ ఇండియా పేరిట వస్త్ర ప్రదర్శన మొదలైంది. మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, భాగల్‌పూర్, కాంతావర్క్, హ్యాండ్ బ్లాక్, ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారి, బెంగాల్ కాటన్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనర్ జాకెట్‌లు, లక్నో చికాన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జువెలరీ వంటివి మహిళలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. దేశ వ్యాప్తంగా 14 నగరాలకు చెందిన చేనేత కారులు తమ ఉత్పత్తులను 70కి పైగా స్టాల్స్‌లో పెట్టి వినియోగదారులకు అందుబాటులో ఉంచారు. ప్రదర్శన ప్రవేశం ఉచితం అని, ఈ నెల 21 వరకు ప్రదర్శన కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.


మియాపూర్‌లో అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

రూ.5.60 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మియాపూర్, ఫిబ్రవరి17 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పనిచేస్తూ ప్రజల మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం మియాపూర్ డివిజన్‌లో రూ.5.60 కోట్లతో చేపట్టనున్న వరదనీటి కాల్వ, సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మియాపూర్ శ్రీలగార్డెన్, జయప్రకాష్ నారాయణనగర్, గుర్నాథం చెరువు నుండి పటేల్ చెరువు వరకు వరదనీటి కాల్వ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేయడం సంతోషంగా ఉందన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించక పోతే సహించేది లేదని, అధికారులు ఎప్పటికప్పుడు పనులు పర్యవేక్షించాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

కులగణన వివరాల నమోదుకు మరో అవకాశం

గచ్చిబౌలి, ఫిబ్రవరి17 (ఆంధ్రజ్యోతి): కులగణన వివరాల నమోదు కోసం రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. ఇటీవల ప్రభుత్వం జరిపిన కులగణనలో పాల్గొనని వివరాల నమోదుకు ప్రత్యేకంగా ప్రభుత్వం అవకాశం కల్పించిందని జీహెచ్‌ఎంసీ అధికారులు తెలిపారు. ఈనెల 17నుంచి 28 వరకు వివరాలు నమోదు చేసుకోవాలని జాయింట్ కమిషనర్ ముకుందారెడ్డి పేర్కొన్నారు. సర్వేలో పాల్గొనని వారు జీహెచ్‌ఎంసీ 040-21111111 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్‌చేసి పేరు నమోదు చేసుకోవచ్చన్నారు. జీహెచ్‌ఎంసీ సిబ్బంది, ఇన్యూమరేటర్లు వారి ఇంటికి వెళ్లి వివరాలు నమోదు చేస్తారని తెలిపారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోని అన్ని డివిజన్ల కార్యాలయాల్లో సంప్రదించినట్లయితే అక్కడ కూడా నమోదు చేస్తారని తెలిపారు. మొదటి జరిపిన సర్వేలో ఇంకా 3,56,323 కుటుంబాలు పాల్గొనలేదని వారు పేర్కొన్నారు.


సమావేశంలో పాల్గొన్న బీసీ కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్, ఉపకమిషనర్ ముకుంద్‌రెడ్డి

కులగణనపై ఆత్మీయ సమావేశం

రాయదుర్గం, ఫిబ్రవరి17 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి టీఎన్‌జీఓ కాలనీలో కాలనీలో కులగణన కార్యక్రమంపై సోమవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీసీ కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్, ఉపకమిషనర్ ముకుంద్‌రెడ్డి పాల్గొన్నారు. ఇటీవల జరిగిన కుల గణనలో పాల్గొనని వారు అందుబాటులో ఉన్న అవకాశాల గురించి ప్రజల్లో అవగాహన పెంచడం లక్ష్యంగా ఈ సమావేశం నిర్వహించినట్లు డీసీ తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ సర్వేలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ప్రేమ్‌కుమార్, టీఎన్‌జీవోఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్, మాజీ అధ్యక్షుడు సుధాకర్, రవీందర్‌రెడ్డి, మహిళా పెన్షనర్ల సంఘం అధ్యక్షురాలు ఉమాదేవి పాల్గొన్నారు.

ప్రజావాణిలో సమస్యలపై ఫిర్యాదు

గచ్చిబౌలి, ఫిబ్రవరి17 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులు పెద్దసంఖ్యలో వచ్చాయి. ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అక్రమ నిర్మాణాలపై ఆరు ఫిర్యాదులు వచ్చినట్లు ఉపకమిషనర్ ముకుందారెడ్డి తెలిపారు. అదేవిధంగా దోమల నివారణపై అత్యధిక దరఖాస్తులు వచ్చాయని, నివారణ చర్యలు వెంటనే చేపడతామని అన్నారు. పారిశుధ్య నిర్వహణపై కూడా దరఖాస్తులు అందాయని, దీని నిర్వహణను మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతామని, ఇప్పటికేకొంతమందికి నోటీసులు జారీ చేశామని, విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.


క్రీడాకారులతో బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రమణ

క్రీడాకారులకు క్రమశిక్షణ ముఖ్యం : రమణ

భెల్‌కాలనీ, ఫిబ్రవరి17 (ఆంధ్రజ్యోతి): క్రీడాకారులకు క్రమశిక్షణ చాలా ముఖ్యమని, క్రమశిక్షణతో మెలిగితేనే విజయం సాధిస్తారని తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రమణ అన్నారు. భెల్ ఎంఐజీకాలనీలో గల సంకల్ప్ బాల్ బ్యాడ్మింటన్ మైదానంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులను కలిసి, మెలకువలను నేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు ప్రోత్సాహనిస్తూ శిక్షణనిస్తున్న మెదక్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సేవలు ఎనలేనివన్నారు. కార్యక్రమంలో బాల్ బ్యాడ్మింటన్ ఫెడరేషన్ సెలక్షన్ కమిటీ మాజీ ఛైర్మన్ వీరభద్రరావు, రైల్వే జట్టు కోచ్ శశి, మెదక్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి వెంకట రమణ, కోచ్‌లు సూరిబాబు, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.


కల్యాణంలో భక్తులు



సీతారామచంద్రస్వామి తిరు కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

సీతారాముల కల్యాణం చూతము రారండి..

కనుల పండువగా రాములవారి బ్రహ్మోత్సవాలు

భెల్‌కాలనీ, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): మంగళవాయిద్యాలు.. మేళతాళాలు..వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ శ్రీ సీతారామ చంద్రస్వామి దివ్యకల్యాణం కనుల పండువగా సాగింది. ఎంఐజీ కాలనీలో గల రామాలయంలో ఘనంగా జరుగుతున్న 20వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం విశేష పూజలు, హోమాలు జరిగాయి. యాగశాలలో ఉదయం నిత్యహోమం, ప్రధాన హోమాలు, త్రేతాగ్నుల పారమాత్మిక , సర్వదైవత్య హోమం జరిగాయి. స్వామివారి కల్యాణ మండపంలో సుందరంగా అలంకరించిన పుష్పాలతో ఏర్పాటు చేసిన మండపంలో సీతామచంద్రస్వామి ఉత్సవ విగ్రహాల ఏర్పాటు దివ్యతిరు కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. వేద పండితులు మంత్రోచ్చరణలు పఠిస్తుండగా.. అర్చకులు సంప్రదాయ నృత్య ప్రదర్శన చేస్తూ స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. సాయంత్రం సీతామహాలక్ష్మీ 1008 తామరపువ్వులతో విశేష కమలహోమం, శ్రీసూక్త సంపుటీకరణతో విశేష హోమాన్ని నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకులు పెద్దింటి వెంకట భాస్కర సత్యనారాయణ చార్యుల పర్యవేక్షణలో జరగగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేవాలయ కమిటీ సభ్యులు పూజాద్రవ్యాలు సమర్పించి ఉత్సవంలో పాల్గొన్నారు.

వివిధ రకాల పండ్లతో స్వామివారికి అలంకరణ

ఐటీ ఉద్యోగాల పేరుతో మోసం

- హెచ్‌ఆర్‌గా పనిచేసిన అనుభవంతో సంస్థ ప్రారంభం
- బ్యాక్‌డోర్ జాబుల పేరుతో నిరుద్యోగుల నుంచి వసూళ్లు
- బోర్డు తిప్పేసిన నిర్వాహకుడి అరెస్ట్



నిందితుడు భార్గవ్‌తోపాటు స్వాధీనం చేసుకున్న ఐడీ కార్డులు, ఆఫర్‌లెటర్లు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): కార్పొరేట్ తరహాలో ఐటీ సంస్థను ప్రారంభించి, యువతలో ఐటీ ఉద్యోగానికి ఉన్న క్రేజ్‌ను క్యాష్ చేసుకొని బోర్డు తిప్పేసిన మోసగాడిని సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. చింతల్ వెంకటేశ్వర నగర్‌కు చెందిన కలువ భార్గవ్ (34) ఎంటెక్ పూర్తి చేసి, పలు ఐటీ సంస్థల్లో హెచ్‌ఆర్ మేనేజర్‌గా పనిచేశాడు. ఐటీ సంస్థలు అభ్యర్థులను ఎలా నియమించుకుంటాయో పూర్తిగా తెలుసుకున్న ఇతడు నిరుద్యోగులను మోసం చేసేందుకు పథకం పన్నాడు. మాదాపూర్ హైటెక్ సిటీ ప్రాంతంలో "నియోజెన్ సాఫ్టెక్ సొల్యూషన్స్" పేరుతో ఐటీ సంస్థను స్థాపించాడు. కార్పొరేట్ కార్యాలయాలకు ఏమాత్రం తీసిపోకుండా ఆఫీసును ఏర్పాటు చేశాడు. సంస్థ పనిచేస్తోందన్న నమ్మకం కలిగించేందుకు కొంత మంది ఉద్యోగులను నియమించుకున్నాడు. నగరంలో పలు కోచింగ్, కన్సల్టెన్సీ నిర్వాహకులను సంప్రదించి వారి నుంచి నిరుద్యోగుల సమాచారం సేకరించాడు. జాబ్ ఆఫర్ అంటూ నిరుద్యోగులకు మెయిల్ చేసేవాడు. స్పందించిన వారిని ఆన్‌లైన్ ఇంటర్వ్యూ చేసేవాడు. బ్యాక్‌డోర్ పేరుతో ఒక్కో నిరుద్యోగి నుంచి రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు వసూలు చేశాడు. వసూళ్ల పూర్తయిన తర్వాత ప్రాజెక్ట్‌లు లేవంటూ సంస్థను మూసివేశాడు. ఇతడి చేతిలో మోసపోయిన బాధితుల్లో కొందరు లాలాగూడ, జీడిమెట్ల, మాదాపూర్, కల్వకుర్తి పోలీస్‌స్టేషన్‌లలో కేసులు నమోదయ్యాయి. భార్గవ్‌పై నిఘాపెట్టిన సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి 5 ఆఫర్ లెటర్లు, 2 ఐడీ కార్డులు, 2 ఫోన్లతోపాటు రూ.లక్ష స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ కోసం నిందితుడితోపాటు స్వాధీనం చేసుకున్న సామగ్రిని లాలాగూడ పోలీసులకు అప్పగించారు.

'నుమాయిష్' ఆదాయంతో విద్యావ్యాప్తి : మంత్రి పొన్నం



జ్ఞాపికను అందజేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

అఫ్జల్‌గంజ్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): ఏటా అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన నుమాయిష్ ద్వారా వస్తున్న ఆదాయాన్ని వెనకబడిన తెలంగాణ ప్రాంతాల్లో విద్యాసంస్థలు నెలకొల్పి, విద్యావ్యాప్తికి కృషి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఎగ్జిబిషన్ సొసైటీ చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. సోమవారం రాత్రి నాంపల్లిలోని ఎగ్జిబిషన్ మైదానంలో గాంధీ సెంటనెరీ హాల్ వేదికగా 84వ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన-2025 నుమాయిష్ ముగింపు ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 46 రోజుల పాటు నిరవధికంగా నుమాయిష్ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా ముగిసిందన్నారు. అందుకు కృషి చేసిన సొసైటీ వర్గాలను ప్రత్యేకంగా అభినందించారు. యేటా నిర్వహణ ద్వారా వచ్చే ఆదాయాన్ని సామాజిక సేవా కార్యక్రమం కింద విద్యాసంస్థలు స్థాపించి విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేస్తున్నారన్నారు. ఇక ప్రభుత్వపరంగా కూడా సహకరిస్తామని భరోసా ఇచ్చారు. దేశ, విదేశాల్లో మరింత ఆదరణ పొందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈసారి దేశ, విదేశాల నుంచి లక్షల మంది సందర్శకులు వచ్చారన్నారు. అనంతరం ఉత్తమ స్టాళ్ల యజమానులు, అధికారులు, ఇతరులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీ ఎం.అనిల్‌కుమార్ యాదవ్, రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ శివసేనారెడ్డి, తెలంగాణ మైనారిటీస్ గురుకులాల విద్యాసంస్థల సొసైటీ ఛైర్మన్ ఫయీమ్ ఖురేషి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతినిధులు నిరంజన్, సురేందర్‌రెడ్డి, డి.మోహన్, ప్రభాశంకర్, రవీయాదవ్ పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షలు టర్నింగ్ పాయింట్

విద్యార్థులకు సూచించిన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు


విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ క్రాంతి వల్లూరు

భెల్‌కాలనీ, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి) : అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ఇష్టపడి చదువుకొని బంగారు భవిష్యత్‌ను నిర్మించుకోవాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు విద్యార్థులకు హితవు పలికారు. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆమె సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. తరగతి గదులు, పారిశుధ్య నిర్వహణ, అందిస్తున్న సౌకర్యాలు, విద్యాబోధనలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రాంగణమంతా పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా తాగునీటి సమస్య, మరుగుదొడ్లు లేకపోవడం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై స్పందిస్తూ బీహెచ్‌ఈఎల్ యాజమాన్యం సీఎస్‌ఆర్ నిధులతో పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ లేఖ రాయాలని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లుకి సూచించారు. పదవతరగతి విద్యార్థులతో సమావేశమై పరీక్షలకు హాజరయ్యే విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచించారు. ప్రణాళికా బద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. చదువును నిర్లక్ష్యం చేయకుండా లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. క్రమశిక్షణ, సమయపాలన చాలా ముఖ్యమని, వాటిని పాటిస్తూ పరీక్షల్లో పదికి పది పాయింట్లు సాధించాలని సూచించారు. తరగతిగదిలో విద్యార్థులను పలు సబ్జెక్టుల్లో ప్రశ్నలడిగి జవాబులు రాబట్టారు.

అనంతరం పాఠశాల వంటశాల, మధ్యాహ్న భోజన నాణ్యతలను పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అధికారులకు సూచించారు. కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్‌లను పరిశీలించారు. చదువులో వెనకంజఉన్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆకస్మిక పర్యటనలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ సంగ్రామ్ రెడ్డి, ఎంఈఓ రాథోడ్ ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు


జీహెచ్‌ఎంసీ సిబ్బందికి చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ రోజాదేవి, నాయకులు


చిన్నారులతో కలిసి కేక్‌కట్ చేస్తున్న మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా


మొక్కలు నాటుతున్న సింధూ ఆదర్శ్‌రెడ్డి

హైదర్‌నగర్, ఫిబ్రవరి17 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు ఆధ్వర్యంలో గోదా కృష్ణ ఫంక్షన్‌హాల్‌లో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు, వివేకానందనగర్ కార్పొరేటర్ రోజాదేవి ముఖ్యఅతిథులుగా హాజరై కేక్‌కట్ చేసి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో సుమారు 50మంది రక్తదానం చేశారు. అనంతరం మొక్కలు నాటారు. జీహెచ్‌ఎంసీ మహిళా సిబ్బందికి చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, నాయకులు స్వరూపరాణి, త్రివేణి, సాయిగౌడ్, అమర్, సురబి, రమేష్, అరవింద్, పాండుగౌడ్, రమేష్, మనీష్, జగదీష్ పాల్గొన్నారు.

గచ్చిబౌలిలో...

రాయదుర్గం, ఫిబ్రవరి17(ఆంధ్రజ్యోతి): కేసీఆర్ జన్మదిన వేడుకలు గచ్చిబౌలిలో నిర్వహించారు. ఖాజాగూడలోని అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు కార్యకర్తలతో కలిసి బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చెన్నంరాజు, దారుగుపల్లి నరేష్, సతీష్ ముదిరాజ్, జగదీష్, సుదర్శన్, రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

● గచ్చిబౌలి గౌలిదొడ్డిలోని సంజీవిని ఆంజనేయ స్వామి దేవస్థానం ప్రతిష్ఠ మహోత్సవంలో మాజీ కార్పొరేటర్ సాయిబాబా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

మొక్కలు నాటిన కార్పొరేటర్

భెల్‌కాలనీ, ఫిబ్రవరి17(ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం పురస్కరించుకుని భారతీనగర్ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. హెచ్‌ఐజీకాలనీ, ఎంఐజీ, ఎల్‌ఐజీకాలనీల్లో మొక్కలు నాటి, ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లను పంపిణీ చేశారు. వార్డు కార్యాలయంలో వేడుకలో కార్పొరేటర్ జిల్లా నాయకులు, అభిమానులతో కలిసి కేక్‌కట్ చేసి, మిఠాయిలను పంచిపెట్టారు. రాష్ట్ర నాయకులు ఆదర్శ్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, సభ్యులు పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి భూమిపూజ

చందానగర్, ఫిబ్రవరి17 (ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ రాజీవ్‌నగర్‌లోని గండమ్మ ఆలయ ప్రాంగణంలో నిర్మించనున్న సీతారాముల ఆలయ నిర్మాణ భూమిపూజ సోమవారం నిర్వహించారు. మిర్యాల రాఘవరావు, ప్రీతం పలువురితో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ, ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేయడం తమకెంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో శ్రీకాకులం వెంకటేశ్వరరావు, సత్యశీవల్లి, కార్తిక్, విజయలక్ష్మి, సాకేత్, కౌసిక్, వందన, యాదయ్య, శివసాయి దంపతులు, రంగారావు, బుజ్జి, చిరంజీవి, పళని, స్వామి, విజయ్, త్రినాథ్, కృష్ణ, రామదాసు, వి.యాదవయ్య, శ్రీపాల్, నవీన్, సంతోష్, రూపని, కాలనీవాసులు పాల్గొన్నారు.


వేద పఠనం చేస్తున్న విద్యార్థులు

లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో వేద పారాయణం

భెల్‌కాలనీ, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లో గల అభిషేక లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో సోమవారం రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన వేద పాఠశాల విద్యార్థులు వేద పారాయణం నిర్వహించారు. మంగళవారం లక్ష్మీనరసింహస్వామి తిరు నక్షత్ర కల్యాణం, ఉత్సవం సందర్భంగా సోమవారం స్వామివారికి నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలు, అర్చనలు దేవాలయ ప్రధాన అర్చకులు భార్గవ్ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద విద్యార్థులు పారాయణం చేస్తుండగా స్వామివారికి తులసి ఆకులతో అర్చన జరిగింది. కాగా మంగళవారం స్వాతి నక్షత్రం సందర్భంగా లక్ష్మీనరసింహస్వామికి విశేష ఫల పంచామృతాభిషేకం, సుదర్శన హోమం, దివ్యకల్యాణం జరుగనున్నాయి.

షిర్డీ సాయిబాబా ఆలయంలో 20వ వార్షికోత్సవం

భెల్‌కాలనీ, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లో గల షిర్డీ సాయిబాబా దేవాలయ 20వ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. దేవాలయ ప్రాంగణంలో గల వినాయక, దత్తాత్రేయ, ద్వారకామయి అంతరాలయాలతో పూజలు జరిగాయి. ఉదయం 108 క్షీరకలశాలతో బాబా విగ్రహానికి అభిషేకం నిర్వహించి, సుగంధ పుష్పాలతో అలంకరించారు. సాయంత్రం వేద పారాయణం, పల్లకీ సేవ తదితర ఉత్సవాలు జరగగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్, ఫిబ్రవరి17 (ఆంధ్రజ్యోతి): పీజేఆర్ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 11నుంచి ఒంటి గంట వరకు పీజేఆర్ రోడ్‌నెంబర్ 1,3,5,7,12లో విద్యుత్ సరఫరా ఉండదు.


ఎల్లమ్మబండ ప్రధాన రహదారిలో వృథాగా పోతున్న తాగు నీరు

తాగునీరు.. రోడ్డు పాలు

హైదర్‌నగర్,ఫిబ్రవరి17(ఆంధ్రజ్యోతి): ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ప్రధాన రహదారిలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా తాగునీటి పైపులైన్ వాల్వును పక్కకు తరలించే క్రమంలో సోమవారం తాగునీరు వృథాగా పోతుంది. గోదావరి నుంచి నగరానికి నీటిని తరలించే ప్రధాన పైపులైను కావడంతో భారీ ఎత్తున తాగునీరు రోడ్డు పాలయింది. నీరు ఒక్కసారిగా ఉబికి రావడంతో రోడ్డు పైకి రాకుండా జలమండలి అధికారులు మోటార్ల సహాయంతో నీటిని నాలాకు తరలించారు.


విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేస్తున్న మథర్ సేవాసమితి ఛైర్మన్ కొండల్‌రెడ్డి

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

గచ్చిబౌలి, ఫిబ్రవరి17(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి మదర్‌సేవా సమితి ట్రస్టు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు భోజనం ప్లేట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సేవాసమితి ట్రస్టు ఛైర్మన్ కొండల్‌రెడ్డి పాల్గొని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ట్రస్టు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.ఇటీవల పాఠశాలకు వచ్చినప్పుడు విద్యార్థులు ప్లేట్లు లేక భోజనం చేసేందుకు ఇబ్బంది పడటం చూశామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్, హరీష్‌రెడ్డి, అనీత, కుర్మారావు, ఎస్‌పి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గొంతెండుతున్న దేవేందర్‌నగర్

గాజులరామారం, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి) : వేసవి రాకముందే ప్రజల గొంతు ఎండుతోంది. పది రోజులకొకసారి వచ్చే నీటితో ప్రజలు అల్లాడుతున్నారు. గతంలో రోజు విడిచి రోజు తాగునీరు వచ్చేది. ఇప్పుడు కనీసం ఐదు రోజులకొకసారి కూడా రావడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ప్రైవేట్ ట్యాంకర్లపై ఆధారపడాల్సి వస్తుందని ప్రజలు తెలుపుతున్నారు. గాజులరామారం డివిజన్‌లోని దేవేందర్‌నగర్‌లోని ఉన్న 15 బస్తీల ప్రజలు తాగునీటి కోసం అవస్థలు పడుతున్నారు. బస్తీ పక్కనే ట్యాంక్ ఉన్నా, నీటి కష్టాలు తీరడం లేదని, అధికారుల తీరుపై మండిపడుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పైనుంచే సరఫరా సరిగా రావడం లేదని, ఏమి చేయాలని సమాధానమిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, ప్రజల తాగునీటి కష్టాలు తీర్చాలని దేవేందర్‌నగర్ ప్రజలు కోరుతున్నారు.



నీటి కష్టాలు తీర్చాలి

పది రోజులకొకసారి వచ్చే తాగునీరు సరిపోవడం లేదు. వచ్చిన నీటితోనే సర్దుకోవాల్సి వస్తోంది. అధికారులు స్పందించి సరిపడ తాగునీటిని అందించాలి.

- బాసమ్మ బతుకమ్మబండ



దుండిగల్‌లోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయంలో ఆర్టీసి బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

ప్రయాణికుల అవస్థలను తీర్చేందుకే నూతన బస్సు సౌకర్యం : ఎమ్మెల్యే

దుండిగల్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి) : ప్రయాణికుల అవస్థలను తీర్చేందుకే నూతన బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సోమవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, దుండిగల్‌లోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నివాసితుల సౌకర్యార్థం సికింద్రాబాద్ వరకు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు(నంబరు 230డి)ఎమ్మెల్యే స్థానికులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివసించే ప్రజలకు దాదాపుగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామని అన్నారు. ఇప్పటికే డీపోచంపల్లి ప్రాంతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నివాసితుల సౌకర్యార్థం గతంలో బస్సు సౌకర్యంకల్పించామని, తాజాగా దుండిగల్‌లో కల్పించామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట సింగిల్ విండో చైర్మన్ మిద్దె బాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ కృష్ణ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ రవి యాదవ్, డబుల్ బెడ్ రూమ్ నివాసితులు ఉన్నారు.

మరో కార్యక్రమంలో..

దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేటలో జరుగుతున్న భ్రమరాంభిక మల్లికార్జునస్వామి కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్వామి వారి ఆశీస్సులతో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, సింగిల్ విండో చైర్మన్ బాల్‌రెడ్డి, బౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, దర్శన్‌రెడ్డి, మరళీయాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, మన్నె శేఖర్, గ్రామస్తులు ఉన్నారు.



ఇంటర్ విద్యార్థులకు పాఠాలు

- జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు ఇంటర్మీడియెట్ జీవన గమనానికి పునాదిగా నిలుస్తుందని జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ అన్నారు. కుత్బుల్లాపూర్ డివిజన్ చింతల్‌లోని భాగ్యరథి డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఆయన సోమవారం కామర్స్ తరగతులను స్వయంగా నిర్వహించారు. ఇంటర్ సమయంలో ఉన్నత విద్యనభ్యసించేందుకు అవసరమైన మెలకువలు తెలుస్తాయని, జ్ఞానం పెంపొందుతుందని తెలిపారు. కామర్స్ అంటే ఆర్థిక, వ్యాపార విషయాలపై అవగాహన పెంచుకోవడమని, విజయం సాధించడానికి కష్టపడి చదవడం అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు పాల్గొన్నారు.

మద్దతు తెలిపిన నాయకులకు క్షీరాభిషేకం

నిజాంపేట్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సోమవారం నిజాంపేట్ కార్పొరేషన్ బాచుపల్లి సిగ్నల్ చౌరస్తా వద్ద ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిల చిత్రపటాలకు వారు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొలన్ వీరేందర్‌రెడ్డి, సురేష్ రెడ్డి, చిట్ల దివాకర్, కాంగ్రెస్ నాయకులు జగదీష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, వీరబాబు, మల్లిఖార్జున్, సత్తిరెడ్డిలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

న్యాయం జరిగేలా చూడాలి

- దుండిగల్ ప్రభుత్వ భూమిలో ఆర్టీఏ శాఖకు 40 ఎకరాలు కేటాయింపు
- ఆందోళనకు సిద్ధమవుతున్న రైతులు
- నిర్మాణాలు చేపడితే సహించం

దుండిగల్,ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ గ్రామంలో ప్రభుత్వ భూమి సర్వే నంబరు 453, 454ల్లో 40 ఎకరాల భూమిని ఆర్టీఏ డిపార్టుమెంట్‌కు ప్రభుత్వం కేటాయించింది. దీంతో ఆ స్థలంలో ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంట్ కమిషనర్ పలు చోట్ల బోర్డులు పాతించారు. ఈ విషయం తెలిసిన గ్రామస్తులు, రైతులు గత 50 సంవత్సరాలుగా ఈ భూములను దున్నుకుని జీవిస్తున్నాం, గతంలో వీటికి పట్టాలు కూడా తమకు ఇచ్చారని తెలిపారు. కానీ రానురాను పెరిగిన రియల్ ఎస్టేట్ పుణ్యమంటూ కొందరు కొన్ని భూములను విక్రయించారు. అప్పట్లో అధికారులు సర్వే చేసిన సమయంలో రైతులు, గ్రామస్తులు అడ్డుపడ్డారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. కాని గత ప్రభుత్వంలోనే ఈ తతంగమంతా జరిగినా సమస్య కొలిక్కిరాలేదు. ఇలా ప్రభుత్వాలు మారినప్పుడల్లా దుండిగల్‌లో ఉన్న నాలుగు వందల పైగా ఉన్న భూమిపైనే దృష్టిసారిస్తున్నారు. వాస్తవంగా భూమి నుంచి మమ్మల్ని పక్కకు జరిపితే తీవ్ర పరిణామాలు ఉంటాయని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. గతంలో ఔటర్‌రింగ్ రోడ్డు కోసం కొంత భూమి, ఈ మధ్యకాలంలో డబుల్ బెడ్‌రూమ్‌లకు కేటాయించి రైతులను మరింత నష్టపరిచారు. వాస్తవంగా ప్రజావసరాలకు తీసుకుంటున్న తమ భూమి ద్వారా తమకేమి న్యాయం చేయడం లేదని కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎమ్మెల్సీ ఎమ్మెల్యేల జోక్యంతో మీ భూములు స్వాధీనం చేసుకుంటే మీకు ఎంతో కొంత నష్టపరిహారం ఇచ్చేలా చూస్తామని హామీలు ఇచ్చారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం గత ఆరుమాసాల క్రితమే అధికారులతో సర్వే చేయించి ఐటీ పరిశ్రమలు స్థాపించి ఉద్యోగవకాశాలు కల్పిస్తారని కూడా చెప్పారు. కాని ఏసమస్య కొలిక్కిరాలేదు. తాజాగా గత మూడు రోజుల క్రితం 40 ఎకరాల భూమిని ఆర్టీఏ డిపార్టుమెంట్‌కు కేటాయించినట్లు ఆశాఖ కమిషనర్ ఆగమేఘాల మీద బోర్డులు పాతించారు. కాని ఆ భూముల్లో ఉన్న రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా భూములు స్వాధీనం చేసుకుని బోర్డులు ఏర్పాటు చేయడం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు.



దుండిగల్ ప్రభుత్వ భూమిలో ఆర్టీఏ అధికారులు ఏర్పాటు చేసిన బోర్డు

భూమినే నమ్ముకుని జీవిస్తున్నాం



ఏ ప్రభుత్వం వచ్చినా రైతులకు మాత్రం న్యాయం చేయడం లేదు. ఇక్కడ రైతుల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూమిలో ఐటీ, డబుల్ బెడ్ రూమ్‌లంటూ, తాజాగా ఆర్టీఏకి కేటాయించి బోర్డులు పాతటం ఆవేదన కలిగిస్తోంది. ప్రస్తుతం 40 ఎకరాలను ఆర్టీఏకి కేటాయించడం, స్థలంలో బోర్డులు ఏర్పాటు చేయడం రైతులను భయాందోళనకు గురిచేస్తుంది. ఈ భూముల్లో నిర్మాణాలు చేపడితే సహించేది లేదు. గ్రామస్తులమంతా ఏకమై ఎలాంటి ఉద్యమానికైనా సిద్ధంగా ఉన్నాం. ఈ విషయంలో ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు పునరాలోచించుకుని రైతులకు న్యాయం జరిగేలా చూడాలి.

- నర్సింహా, అర్జున్, రైతులు

ప్రభుత్వ ఆదేశాల మేరకే స్వాధీనం



దుండిగల్‌లో ప్రభుత్వ అసైన్డ్ భూమి సర్వే నంబర్ 453, 454ల్లో దాదాపు 450 ఎకరాలకు పైగా భూమిని ప్రభుత్వ ఆదేశాలతో స్వాధీనం చేసుకున్నాం. ఈ భూమిని ప్రజల అవసరాల కోసం ప్రభుత్వం విడతల వారీగా పలుశాఖలకు కేటాయిస్తుంది. గతంలో ఐటీ పరిశ్రమల కోసం కూడా సర్వే జరిగింది. తాజాగా 40 ఎకరాలు ఆర్టీఏ శాఖకు ప్రభుత్వం కేటాయించింది. ఈ శాఖ అధికారులు ఈ భూమిని స్వాధీనం చేసుకుని బోర్డులు ఏర్పాటు చేశారు.ఏదైనా ప్రభుత్వ నిర్ణయం ప్రకారమే జరుగుతుంది కాని ఎవరి ప్రమేయం అందులో ఉండదు. అందుకు రైతులు కూడా సహకరించాలి.

- మతీన్, తహసీల్దార్, దుండిగల్



రోడ్డుపై ఏర్పడిన గుంత

సాయినగర్‌లో అధ్వానంగా రోడ్డు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని సాయినగర్ నుంచి శివారెడ్డినగర్‌కు వెళ్లే రోడ్డు అధ్వానంగా మారింది. రోడ్ నంబర్ 3 మలుపు వద్ద గుంతలు పడటంతో వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు తెలుపుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేసి ప్రమాదాలను అరికట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గాజులరామారం, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం విద్యుత్ సబ్‌స్టేషన్ మహాదేవపురం 11కేవీ ఫీడర్ల మరమ్మతుల కారణంగా నేడు ఉదయం 11 నుంచి 3 వరకు ద్వారకానగర్, శ్రీరామ్‌నగర్, గాజులరామారం గ్రామం, యండమూరి లే-అవుట్, చెన్న కేశవనగర్ లే-అవుట్‌లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈ చైతన్య భార్గవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

కబ్జాదారులకు నోటీసులు

- కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు

జీడిమెట్ల, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయ భూములను కులసంఘాల ముసుగులో కబ్జాలు చేసి ప్రహరీ నిర్మించిన వారికి హైడ్రా ఆదేశాల మేరకు సోమవారం కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ నెల 24 లోపు నిర్మాణాలు చేపట్టినవారు సరైన పత్రాలు చూపించాలని ఆర్ఐ గులామ్ ఖలీల్ ఆదేశించారు. అదేవిధంగా కబ్జాలు చేసి గదులు నిర్మించిన వారికి కూడా నోటీసులు అందించారు. గౌడ సంఘం, కురమ సంఘం, యాదవ సంఘం, రెడ్డి సంఘం, వైశ్య సంఘం, శనీశ్వర, సమ్మక్క సారలమ్మ, తుల్జాభవానీ, ఆలయాలు, మానికేశ్వరిమాతా, మార్కండేయ ఆలయ ప్రహరీ నిర్మాణాలు, పాల డైరీ, ఇంకా అక్రమంగా నిర్మాణాలు సాగించిన వారికి నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందినవారు తప్పన సరిగా స్పందించి డాక్యుమెంట్లు చూపాలని, లేదంటే హైడ్రా ఆధ్వర్యంలో చర్యలు తప్పవని తెలిపారు.

ప్రజావాణిలో ఫిర్యాదులు



ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న డీసీ మల్లారెడ్డి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో సమస్యలను పరిష్కరించాలని పలువురు ఫిర్యాదు చేసినట్లు ఉప కమిషనర్ మల్లారెడ్డి తెలిపారు. జగద్గిరిగుట్ట డివిజన్ అంజయ్యనగర్‌లో రోడ్డును ఆక్రమించి బాల్కని నిర్మాణం చేయడంతో పాదచారులకు, వాహనదారులకు ఇబ్బందిగా మారిందని స్థానికులు ఫిర్యాదు చేశారన్నారు. అదేవిధంగా రింగ్‌బస్తీలో నిబంధనలకు విరుద్ధంగా ఐదంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నారని, దీనివల్ల వల్ల భవిష్యత్‌లో డ్రైనేజీ వ్యవస్థ సరిపోక ఇబ్బందులు పడే అవకాశముందని మా దృష్టికి వచ్చిందన్నారు. గాజులరామారం డివిజన్ పరిధిలోని రావినారాయణరెడ్డినగర్ ఫేజ్-2లో పది సంవత్సరాల క్రితం వేసిన రోడ్డు శిథిలమైందని, కొత్తగా సీసీ రోడ్లు వేయాలని ఫిర్యాదు చేశారని, త్వరలోనే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

రంగారెడ్డినగర్ డివిజన్‌లో

పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి) : రంగారెడ్డినగర్ డివిజన్‌లోని కుత్బుల్లాపూర్ జలమండలి కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో వివిధ కాలనీలకు చెందిన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నీటి సమస్యలపై ఫిర్యాదులను అందజేశారు. వీనస్ ఎన్‌క్లేవ్, పద్మానగర్‌లలో లోవాటర్ ప్రెజర్, రామకృష్ణనగర్‌లో నూతన పైప్‌లైన్‌లు ఏర్పాటుచేయాలని ఆయా కాలనీల సంక్షేమ సంఘా ల సభ్యులు వినతిపత్రాలను అందజేశారు.



శుభాకాంక్షలు

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

- దుండిగల్ (ఆంధ్రజ్యోతి)



తల్లిదండ్రులతో కలిసి మోటర్‌ను ఉపాధ్యాయులకు అందజేస్తున్న చిన్నారి

పాఠశాలకు బోరు మోటర్‌ను అందజేసిన చిన్నారి

పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి) : రంగారెడ్డినగర్‌కు చెందిన సురేష్ గౌడ్, సౌమ్య దంపతుల కుమార్తె హైత్విగౌడ్ తల్లిదండ్రులు కొనుక్కోవడానికి ఇచ్చిన డబ్బులను పోగుచేసి(గల్లాగురికి), ఆ డబ్బులతో స్థానికంగా గల ప్రభుత్వ పాఠశాల సౌకర్యార్థం బోరు మోటార్‌ను ఉపాధ్యాయులకు సోమవారం అందజేసింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ చిన్ననాటి నుంచే పిల్లలకు మంచి అలవాట్లను నేర్పినప్పుడే సమాజం పట్ల బాధ్యత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సుధాకర్, యాదిరెడ్డి, సుధీర్ పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్



చేతికి అందేలా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల డివిజన్‌లోని వెంకన్నహిల్స్ రోడ్ నంబర్-2లో 25 సంవత్సరాల క్రితం ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి కాలనీ అభివృద్ధి చెందుతుండటం, రహదారులు ఎత్తుగా వేయడంతో ట్రాన్స్‌పార్మర్ చిన్నపిల్లలు ఆడుకునేటప్పుడు చేయికి తగిలే విధంగా మారింది. ట్రాన్స్‌ఫార్మర్ కిందకు ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ట్రాన్స్‌పార్మర్‌ను అక్కడి నుంచి తరలించి ఖాళీగా ఉన్న ప్రాంతంలో ఏర్పాటుచేయాలని మహిళలు, అసోసియేషన్ సభ్యులు కోరుతున్నారు.

'నుమాయిష్' ఆదాయంతో విద్యావ్యాప్తి

- ప్రభుత్వ తరపున సహకరిస్తాం
- ముగింపు ఉత్సవాల్లో మంత్రి పొన్నం

అఫ్జల్‌గంజ్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): ఏటా అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన నుమాయిష్ ద్వారా వస్తున్న ఆదాయాన్ని వెనకబడిన తెలంగాణ ప్రాంతాల్లో విద్యాసంస్థలు నెలకొల్పి, విద్యావ్యాప్తికి కృషి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఎగ్జిబిషన్ సొసైటీ చేస్తున్న కృషిని కొనియాడారు. సోమవారం రాత్రి నాంపల్లిలోని ఎగ్జిబిషన్ మైదానంలో గాంధీ సెంటనరీ హాల్ వేదికగా 84వ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన-2025 నుమాయిష్ ముగింపు ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 46 రోజుల పాటు నిరవధికంగా నుమాయిష్ ఎలాంటి ఇబ్బందులు, అవరోధాలు లేకుండా ప్రశాంతంగా ముగిసిందన్నారు. అందుకు కృషి చేసిన సొసైటీ వర్గాలను ప్రత్యేకంగా అభినందించారు.

ఏటా నిర్వహణ ద్వారా వచ్చే ఆదాయాన్ని సామాజిక సేవా కార్యక్రమం కింద విద్యాసంస్థలు స్థాపించి విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేస్తున్నారన్నారు. ఇక ప్రభుత్వపరంగా కూడా సహకరిస్తామని భరోసా ఇచ్చారు. దేశ, విదేశాల్లో మున్ముందు మరింత ఆదరణ పొందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈసారి దేశ, విదేశాల నుంచి లక్షల మంది సందర్శకులు వచ్చారన్నారు. అనంతరం ఉత్తమ స్టాళ్ల యజమానులు, అధికారులు, ఇతరులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు ఎం. అనిల్‌కుమార్ యాదవ్, రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ శివసేనారెడ్డి, తెలంగాణ మైనారిటీస్ గురుకులాల విద్యాసంస్థల సొసైటీ చైర్మన్ ఫయిమ్ ఖురేషి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతినిధులు నిరంజన్, సురేందర్ రెడ్డి, డి. మోహన్, ప్రభాశంకర్, రవీయాదవ్ పలువురు పాల్గొన్నారు.



జ్ఞాపికను అందజేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

అపార్టుమెంట్‌లో అగ్నిప్రమాదం

నిజాంపేట్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతినగర్ ప్రాంతంలోని పంచకట్టు దోశ రెస్టారెంట్ పక్కన ఉన్న సాయి అనూష రెసిడెంట్ అపార్టుమెంట్‌లో సోమవారం అగ్ని ప్రమాదం జరిగింది. సురేష్ అనే వ్యక్తి తన ఫ్లాట్‌లో జరిగిన ప్రమాదాన్ని కూడా పసిగట్టలేదు. అపార్టుమెంట్ వాసులు దీనిని పసిగట్టి హుటాహుటిన తలుపులు బద్దలకొట్టి నిద్రపోతున్న సురేష్‌ను లేపారు. మంటలపై నీళ్లు చల్లి ఆర్పారు. సురేష్‌కు ఎలాంటి గాయాలు కాలేదు. ఇతడు ఒక్కడే అపార్టుమెంట్‌లో ఉంటున్నాడు. స్థానికుల సమాచారంతో ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను పూర్తిగా ఆపివేశారు. సోఫాసెట్, ఇతర సామగ్రి అంతా కాలిపోయింది. ఎలాంటి ప్రాణపాయం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

విద్యుత్ షాక్‌తో బాలుడి మృతి



మృతుడు ఎజాజ్

గాజులరామారం, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): కటింగ్ బ్లేయర్‌తో విద్యుత్ వైరును కట్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో బాలుడు మృతి చెందిన సంఘటన సోమవారం సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ భరత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కైసర్‌నగర్‌కు చెందిన అలీమ్‌ఖాన్ కుమారుడు ఎజాజ్(13) సంవత్సరాలు స్థానికంగా అరబిక్ స్కూల్లో చదువుతూ ఇంట్లోనే ఉంటున్నాడు. ఇంటి పక్కనే ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయం సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న షట్టర్ వద్దకు వెళ్లి కటింగ్ బ్లేయర్‌తో విద్యుత్ వైరును కట్ చేస్తుండగా కరెంట్ షాక్ కొట్టింది. దీంతో బాలుడు అక్కడే పడిపోగా, గుర్తించిన తండ్రి ఆస్పత్రికి తరలించాడు. బాలుడిని పరిశీలించిన వైద్యులు అప్పటికే మరణించాడని నిర్ధారించారు. బాలుడి తండ్రి అలీమ్‌ఖాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

ఐటీ ఉద్యోగాల పేరుతో మోసం

- హెచ్‌ఆర్‌గా పనిచేసిన అనుభవంతో సంస్థ ప్రారంభం
- పలువురి నుంచి వసూళ్లు
- బోర్డు తిప్పేసిన నిర్వాహకుడి అరెస్ట్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): కార్పొరేట్ తరహాలో ఐటీ సంస్థను ప్రారంభించి, యువతలో ఐటీ ఉద్యోగానికి ఉన్న క్రేజ్‌ను క్యాష్ చేసుకొని బోర్డు తిప్పేసిన మోసగాడిని సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. చింతల్ వెంకటేశ్వర నగర్‌కు చెందిన కలువ భార్గవ్ (34) ఎంటెక్ పూర్తి చేసి, పలు ఐటీ సంస్థల్లో హెచ్‌ఆర్ మేనేజర్‌గా పనిచేశాడు. ఐటీ సంస్థలు అభ్యర్థులను ఎలా నియమించుకుంటాయో పూర్తిగా తెలుసుకున్న ఇతడు నిరుద్యోగులను మోసం చేసేందుకు పథ కం పన్నాడు. మాదాపూర్ హైటెక్ సిటీ ప్రాంతంలో "నియోజెన్ సాఫ్టటెక్ సొల్యూషన్స్" పేరుతో ఐటీ సంస్థను స్థాపించాడు. కార్పొరేట్ కార్యాలయాలకు ఏమాత్రం తీసిపోకుండా ఆఫీసును ఏర్పాటు చేశాడు. సంస్థ పనిచేస్తోందన్న నమ్మకం కలిగించేందుకు కొంతమంది ఉద్యోగులను నియమించుకున్నాడు. నగరంలో పలు కోచింగ్, కన్సల్టెన్సీ నిర్వాహకులను సంప్రదించి వారి నుంచి నిరుద్యోగుల సమాచారం సేకరించాడు. జాబ్ ఆఫర్ అంటూ నిరుద్యోగులకు మెయిల్ చేసేవాడు. స్పందించిన వారిని ఆన్‌లైన్ ఇంటర్వ్యూ చేసేవాడు. బ్యాక్‌డోర్ పేరుతో ఒక్కో నిరుద్యోగి నుంచి రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు వసూలు చేశాడు. వసూళ్లు పూర్తయిన తర్వాత ప్రాజెక్టులు లేవంటూ సంస్థను మూసివేశాడు. ఇతడి చేతిలో మోసపోయిన బాధితుల్లో కొందరు లాలాగూడ, జీడిమెట్ల, మాదాపూర్, కల్వకుర్తి పోలీస్‌స్టేషన్‌లలో కేసులు నమోదయ్యాయి. భార్గవ్‌పై నిఘాపెట్టిన సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి 5 ఆఫర్ లెటర్లు, 2 ఐడీ కార్డులు, 2 ఫోన్లతోపాటు రూ.లక్ష స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ కోసం నిందితుడితో పాటు స్వాధీనం చేసుకున్న సామగ్రిని లాలాగూడ పోలీసులకు అప్పగించారు.



నిందితుడు భార్గవ్‌తోపాటు స్వాధీనం చేసుకున్న ఐడీ కార్డులు, ఆఫర్‌లెటర్లు

పరికి చెరువును కాపాడాలని వినతి



బుద్ధ భవన్ ముందు వినతి పత్రంతో చెరువు పరిరక్షణ సమితి సభ్యులు

జీడిమెట్ల, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి) : పరికి చెరువును కాపాడాలని చెరువు పరిరక్షణ సమితి సభ్యులు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జగద్గిగిరిగుట్ట, గాజులరామారం పరిధిలో ఉన్న చెరువును హైడ్రా కమిషనర్ సందర్శించిన అనంతరం చెరువులో కబ్జాలు నిరంతరం కొనసాగుతున్నాయి. చెరువులో మట్టి పోసి కబ్జాచేస్తున్నారని, ఇళ్లు నిర్మించకుండా హైడ్రా అధికారులు చర్యలు తీసుకోవాలని సోమవారం బుద్ధ భవన్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో చెరువు పరిరక్షణ సమితి నాయకులు ఉమామహేష్, సాయికుమార్ పంతులు, పవన్‌రెడ్డి, జంబూ, భరత్ వినతిపత్రాన్ని అందజేశారు.

దీనిని పరిశీలించిన హైడ్రా కమిషనర్ చెరువులో పోస్తున్న మట్టిని, ఇంటి నిర్మాణాలు జరుగకుండా నోటీసులు జారీ చేసి, వాటిని తొలగించాలని, రెండు వారాల్లో పూర్తి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



రామకృష్ణ మైతి (ఫైల్)

పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి) : డీసీఎంలో ఎక్కుతుండగా గుర్తు తెలియని వాహనం ముగ్గురుని ఢీకొట్టిన సంఘటనలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ వ్యక్తి మృతి చెందాడు. ఎస్సై మహేశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. వెస్ట్ బెంగాల్‌కు చెందిన రామకృష్ణ మైతి(35), అదే ప్రాంతానికి చెందిన టపాస్ గురియా(34), గురువాస్ దాస్(20)లు బతుకుదెరువు కోసం వలస వచ్చి పేట్ బషీరాబాద్‌లోని క్రియేషన్ డెకరేషన్‌లో సుమారు సంవత్సరం నుంచి కూలిగా పని చేస్తున్నారు. ఈ నెల 16న సాయంత్రం కొంపల్లి బ్రిడ్జి పైన డీసీఎంలో ముగ్గురు వ్యక్తులు ఎక్కుతుండగా వెనకనుంచి గుర్తుతెలియని వాహనం అతివేగంగా వచ్చి డీసీఎంకు ఎడమవైపున ఢీకొట్టింది. ఈ ప్రమాదం లో ఇద్దరికి స్వల్ప గాయాలవగా, రామకృష్ణ మైతికి తీవ్రగాయాలు కాగా మల్లారెడ్డి ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అతడు సోమవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కేసునమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.